


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 10-2-2026 పేజీలు : 10


## ములుగులో త్రిముఖ పోటీపై నెలకొన్న

# ఉత్కంఠ



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ములుగు మున్సిపాలిటీ ఎన్నికలప్రచారం సోమవారం సాయంత్రంతో అధికారికంగా ముగిసింది.కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజేపీ మధ్య త్రిముఖ పోటీ నెలకొనగా చివరిరోజు వరకు హోరా హోరీగా ప్రచారం సాగింది. అన్ని వార్డుల్లో అభ్యర్థులు ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేశారు.మంత్రి సీతక్క సొంత నియోజక వర్గం కావడంతో కాంగ్రెస్ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.ఆమె స్వయంగా వార్డులన్నింటిలో పర్యటించి అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రస్తావిస్తూ ఓటర్ల మద్దతు కోరారు.బిఆర్ఎస్ తరఫున ఎన్నికల ఇన్‌చార్జ్ సత్యవతి రాథోడ్,జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు,నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.బిజేపి తరఫున ఎంపీ ఈటల రాజేందర్ ప్రచారంలో పాల్గొని పార్టీ అభ్యర్థులకు ఊతమిచ్చారు. ప్రచారం ముగిసిన తర్వాత నిశ్శబ్ద కాలంలో ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగే అవకాశముందని అన్ని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులతో కట్టుదిట్టమైన నిఘా అవసరమని ప్రజలు కోరుతున్నారు.

మిగతా 3లో...

- ములుగులో ముగిసిన మున్సిపల్ ప్రచార పోరు- ఓటర్ల తీర్పు ఏవిధంగా ఉంటుందో - మొదలుకానున్న నిశ్శబ్ద రాజకీయం

## ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన ప్రైవేటు పాఠశాల బస్సు

### అక్కడికక్కడే ఇద్దరు మృతి

మిగతా 5లో...

పర్వతగిరి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని శ్రీనగర్ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా శంభునిపేటకు చెందిన ఓ కుటుంబం అన్నారం షరీఫ్ దర్గాలో కందూరుకు ట్రాక్టర్లో వెళ్లి.. ఇంటికి తిరిగి వస్తున్నారు.



### నర్సంపేట గల్లీ గల్లీలో అభివృద్ధి బీఆర్ఎస్ నాయకులకు

## కనిపించడం లేదా

బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



6 లో..

# ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్- వివిధ విభాగాలకు చెందిన 99 ఫిర్యాదుల స్వీకరణ**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):** ప్రజావాణి ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 43, ఇంజనీరింగ్ 25, రెవిన్యూ 11, హెల్త్ అండ్ శానిటేషన్ 15, నీటి సరఫరా 05 మొత్తం 99 ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్,



సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య ,టి ఓ రామకృష్ణ, ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణ విలీన గ్రామ లలో బిఆర్ఎస్ ఇంటింట ప్రచారం

**మాజీ శాసనసభ్యులు పెద్ది**

**నర్సంపేట ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీచేస్తున్న 30 మంది అభ్యర్థులు,అనుభవం,అంకితభావంతో ప్రజాసేవా చేసేవారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఒక్కసారి పోల్చుకుని ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్నాను.కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయు అభ్యర్థుల స్వభావం,పనితీరుప్రజలుగమనించాలని,కోరుతున్నాను.నర్సంపేట పట్టణంలో సామాన్య ప్రజలపై అధికార పార్టీ నాయకులు చేస్తున్నగుండాయిజం,రౌడీయిజం,భూఆక్రమణలు,వేదింపులు,బెదిరింపులు పెరిగిపోతున్నాయి.కాంగ్రెస్ పార్టీ వారికి ఓట్లు వేసి గెలిపిస్తే నర్సంపేట భవిష్యత్తు అంధకారంగా మారుతుంది కావున దయచేసి ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలని కోరుతున్నాను కాంగ్రెస్ పార్టీ,ప్రజల అభిప్రాయాలతో సంబంధంలేకుండా,అశాస్త్రీయంగా గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేశారు కాంగ్రెస్ పార్టీ ఓటమి బయంతో గ్రామాలను వార్డులుగా విడగొట్టి ఉనికి లేకుండా చేశారు.గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసి ఉపాధి హామీ పథకం లేకుండా రైతులను రైతు కూలీలను మోసం చేశారురెండు సంవత్సరాలుగా నర్సంపేట నియోజకవర్గం,మున్సిపాలిటీ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి,ఎన్నికలు ఉన్నప్పుడు నాణ్యత లేని రోడ్లు, డ్రైనేజీ పనులు చేస్తున్నారు.నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు తీసుక వచ్చిన నిధులతోనే నర్సంపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నవి.దొంతి మాధవరెడ్డి నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అదనంగా ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదా



నర్సంపేట ప్రజలు ఆశీర్వదించి నన్ను ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే చరిత్రలో నిలబడే విధంగా అభివృద్ధి చేసి చూపించాను.నర్సంపేట పట్టణ ప్రజలకు శాశ్వతమైన విద్య, వైద్యశ్రీ ,తాగు నీటిలాంటి సౌకర్యాలను అందించాను.నర్సంపేట పట్టణాన్ని మోడల్ సిటీగా ఆధునిక సౌకర్యంతో కూడిన మెడికల్ కళాశాల, జిల్లా హాస్పిటల్ ,నర్సింగ్ కళాశాల ,గురుకులాలు,సెంట్రల్ లైటింగ్,జంక్షన్ల అభివృద్ధి,ఇంటింటికి తాగునీరు నల్ల కలెక్షన్,పిఎన్జి గ్యాస్ కనెక్షన్ అందించి శాశ్వత అభివృద్ధిని చేసి చూపించాను.నర్సంపేట మున్సిపాలిటీ లోని మేధావులను, యువకులను, మహిళలను, వ్యాపారస్తులను అన్ని వర్గాల ప్రజలను కోరుతున్నాను విజ్ఞతతో ఆలోచించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల యొక్క కారు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

# మహా శివరాత్రి జాతర పై సమన్వయ సమీక్షా



**కాళేశ్వరం ఫిబ్రవరి:09(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం పుణ్యక్షేత్రం లోసోమవారం కాళేశ్వరం దేవాలయ సమావేశ మందిరంలో శ్రీయుత సబ్ కలెక్టర్ మాయాంగ్ సింగ్ ఆధ్వర్యంలో పోలీస్, రెవెన్యూ, దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బి, ఫారెస్ట్ శాఖల అధికారులతో కలిసి మహాశివరాత్రి జాతర నిర్వహణ ఏర్పాట్లపై సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూగత సంవత్సరం నిర్వహించిన మహాశివరాత్రి జాతరను దృష్టిలో ఉంచుకొని, దేవాలయమునకు వచ్చు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. జాతర సమయంలో భక్తుల రాకపోకలు, భద్రత, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం మహాశివరాత్రి జాతర వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు..ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డి.ఎస్.పి సూర్యనారాయణ, కార్య నిర్వహణ అధికారి ఎస్. మహేష్, ఎమ్మార్వో రామారావు, ఎంపీడీవో రవీంద్రనాథ్, సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. యువతను క్రీడల వైపు ఆకర్షించి, దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. సోమవారం నగరంలోని మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైన ఈ పోటీల్లో వరంగల్ జిల్లాకు చెందిన వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో పోటీలు జరుగుతుండగా, ప్రతి మ్యాచ్‌లో ఆటగాళ్లు తమ ప్రతిభను చాటుతున్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రేక్షకులు హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించడంతో స్టేడియం సందడిగా మారింది. ఈ సందర్భంగా బాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు, అధికారులు మాట్లాడుతూ, సీఎం కప్ పోటీలు భవిష్యత్‌లో రాష్ట్రానికి మంచి క్రీడాకారులను అందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సీఎం కప్ పోటీలు దోహదపడుతున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):** నగరంలోని 34 డివిజన్ శివ నగర్ మెట్లబావి వద్ద గల శ్రీ ధన మైసమ్మ దేవాలయం అమ్మవారికి కట్టిన 82 చీరలను తూర్పుకోటకు చెందిన నలివెల జయ రవీందర్ లు రూ. 21000 లకు కొనుగోలు చేశారు. ఇట్టి వాటిని వారి కూతురు కీర్తిశేషులు నలివెల సజ జ్ఞాపకార్థం ఆదివారం ఆలయ అధ్యక్షులు తోట బాబన్న ఆధ్వర్యంలో శ్రీ దన మైసమ్మ ఆలయంలో నిరుపేద వృద్ధ, దివ్యాంగ మరియు వితంతు మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం తోట బాబన్న మాట్లాడుతూ అమ్మవారి చీరలను పేదలకు పంచిన నలివేల రవీందర్ జయ లకు ధన మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కరాటే ప్రభాకర్ ఉమా, 35వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి మెరుగు అశోక్, గద్దం రవి, ఆలయ గౌరవ అధ్యక్షులు కందకట్ల భాస్కర్, దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, జిల్లా కార్యదర్శి బత్తిని రాజు, కార్యదర్శి ఎండి సాదిక్, 34వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు లావణ్య, తూర్పుకోట నాయకులు అర్షం రాంబాబు, బెదద వీరన్న, బోయిని దూడయ్య,ఎసిరెడ్డి రమేష్, ఏసీరెడ్డి ప్రభాకర్,33 వ డివిజన్ నాయకులు మెంగని నరేష్, రవీందర్, అప్పని కృష్ణ, పాషాబోయిన విజయ్ హాజరైనారు. ఈ ముఖ్య అతిథులను ఆలయ అధ్యక్షులు తోట బాబన్న అమ్మవారి ఫోటో మరియు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కోశాధికారి యాద రవి, అర్చకులు రాజేందర్ మరియు వృద్ధ మహిళలు, వితంత మహిళలు, దివ్యాంగ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో త్రిముఖ పోటీపై నెలకొన్న ఉత్కంఠ

**- ములుగులో ముగిసిన మున్సిపల్ ప్రచార పోరు- ఓటర్ల తీర్పు ఏవిధంగా ఉంటుందో**

**- మొదలుకానున్న నిశ్శబ్ద రాజకీయం**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీ ఎన్నికలప్రచారం సోమవారం సాయంత్రంతో అధికారికంగా ముగిసింది.కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజేపీ మధ్య త్రిముఖ పోటీ నెలకొనగా చివరిరోజు వరకు హోరా హోరీగా ప్రచారం సాగింది. అన్ని వార్డుల్లో అభ్యర్థులు ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేశారు.మంత్రి సీతక్క సొంత నియోజక వర్గం కావడంతో కాంగ్రెస్ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.ఆమె స్వయంగా వార్డులన్నింటిలో పర్యటించి అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రస్తావిస్తూ ఓటర్ల మద్దతు కోరారు.బిఆర్ఎస్ తరఫున ఎన్నికల ఇన్‌చార్జ్ సత్యవతి రాథోడ్,జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు,నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.బిజేపి తరఫున ఎంపీ ఈటల రాజేందర్ ప్రచారంలో పాల్గొని పార్టీ అభ్యర్థులకు ఊతమిచ్చారు. ప్రచారం ముగిసిన తర్వాత నిశ్శబ్ద కాలంలో ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగే అవకాశముందని అన్ని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులతో కట్టుదిట్టమైన నిఘా అవసరమని ప్రజలు కోరుతున్నారు.పోలింగ్ సందర్భంగా ఈ నెల 11న స్థానిక సెలవు ప్రకటిస్తూ కలెక్టర్ దివాకర ఉత్తర్వులు జారీ చేశారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు.ఇక ములుగు మున్సిపాలిటీ భవితవ్యాన్ని ఓటరు తీర్పే నిర్ణయించనుంది.



# బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాలలో 80 వ పుట్టినరోజు జరుపుకున్న చెన్న ఆగయ్య


**కొడకండ్ల, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన చెన్న ఆగయ్య సోమవారం తన 80వ పుట్టినరోజు సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో కొడకండ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పుట్టినరోజు జరుపుకున్నారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షుడు గుర్రం రమేష్ మాట్లాడుతూ చెన్న ఆగయ్య పుట్టినరోజును పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందకరమైందని, ఇది అభినందనీయమైన కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చెన్న ఆగయ్య కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమానికి వెంటనే అనుమతి ఇచ్చిన ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఎల్లప్పుడూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి గౌరవ అధ్యక్షుడు షేక్ అక్బర్, కార్యదర్శి పసునూరి సురేష్, లీగల్ అడ్వైజర్ పసునూరి అరుణ్ గోపాల్ , ఈసీ మెంబర్ చిలుసాని రవి, సభ్యులు రాజేంద్రప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనరల్ అబ్జర్వర్ నర్సింహా రెడ్డి ల సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియని నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న జనగాం, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓ లను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. జనగాం మున్సిపాలిటీ కి సంబందించి 30 వార్డ్ లలో 66 పోలింగ్ స్టేషన్స్ కి 20 శాతం రిజర్వ్ తో 80 పిఓ, 80 ఏపిఓ, 240



ఓపిఓ లు స్టేషన్ ఘనపూర్ కి సంబందించి 18 వార్డ్స్ కి 36 పోలింగ్ స్టేషన్స్ కి 20 శాతం రిజర్వ్ తో 44 పిఓ, 44 ఏపిఓ,132 ఓపిఓ లను ర్యాండమైజేషన్ ద్వారా నియమించారు. జనగాం మున్సిపాలిటీ కి సంబందించి 26 పోలింగ్ లొకేషన్ లకు 28 మంది, ఘనపూర్ కి సంబందించి 7 లొకేషన్ లకు 9 మంది మైక్రో అబ్సర్వర్ లను కూడా ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, నోడల్ అధికారి హౌసింగ్ పీడీ మాతృ నాయక్, ఈడిఎం గౌతమ్ పాల్గొన్నారు.

# ఈ డ్యాంని పట్టించుకునేవారు లేరా

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు దాహార్తి తీర్చిన నీటి వనరు**

**ఖానాపూర్/ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్, అయోధ్య నగర్ మధ్యలో ఉన్న రిజర్వాయర్ ( డ్యాం ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అప్పటి నర్సంపేట శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ రిజర్వాయర్ వల్ల నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా మంచి నీటి సమస్య ఉండకూడదని ఆలోచన చేసి రూ.38 కోట్ల నిధులతో 2002 సంవత్సరంలో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తెచ్చారు. కొన్ని సంవత్సరాలు నర్సంపేట డివిజన్లోని 6 మండలాలకు త్రాగునీరు అందించారు. ఉమ్మడి రాష్ట్రం విభజన తర్వాత ప్రభుత్వాలు మారిన తర్వాత పాలకులు రిజర్వాయర్ పట్టించుకోలేదు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంతో ఇలాంటి త్రాగునీరు వనరులను పక్కన పెట్టేసింది. రిజర్వాయర్ గూర్చి అసెంబ్లీలో ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అప్పట్లో అసెంబ్లీలో ప్రస్తావించారు. పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కానీ కోట్ల నిధులతో చేపట్టిన రిజర్వాయర్ గూర్చి ఒక్క పైసా విడుదల కాకపోవడంతో అభివృద్ధికి నోచుకోలేదు. ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మోక్షం కలగాలని మండలంతో పాటు, నియోజక వర్గ వ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్నారు.



# కోల శ్రీనివాస్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

**ఎమ్మెల్యే నాగరాజు**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 9, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కి చెందిన కోల శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా సోమవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బెజ్జం పాపరావు మరియు మాజీ కౌన్సిలర్ సమ్మెట సుధీర్, కాంగ్రెస్ నాయకులు మన్నె బాబు రావు, బానోతు సింగ్ లాల్ తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదకు నేస్తం- నల్లెల కుటుంబం

**- 8వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నల్లెల స్వాతి - భరత్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** నల్లెల వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న తమను గెలిపిస్తే అభివృద్ధికి సాక్ష్యంగా నిలబడతామని 8 వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నల్లెల స్వాతి భరత్ కుమార్ అన్నారు. ములుగులో 8 వార్డులో ప్రతీ ఓటరును ఇంటింటికీ వెళ్లి కలుస్తూ ములుగుకు నల్లెల కుమారస్వామి చేసిన సేవలు గుర్తు చేస్తూ ప్రతీ మనసులో ఒక ప్రేమ ముద్రను వేసి, నేనున్నానని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉన్నానని తెలిపారు.ములుగు జిల్లా ప్రజల గుండెల్లో బలమైన ప్రజానాయకుడిగా ముద్ర వేసిన నల్లెల వారసులుగా తమను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ములుగు అభివృద్ధికి తోడ్పాటును అందించేలా కృషి చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి జోగు ప్రకాష్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

**రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి జోగు ప్రకాష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ప్రజలను కోరారు. జనగామ పట్టణంలో మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా 5వ వార్డులో మిత్ర పక్షం అభ్యర్థి జోగు ప్రకాష్ గెలుపు కోసం మద్దతుగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి జోగు ప్రకాష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిస్తే మన వార్డు మరింత అభివృద్ధి అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహరెడ్డి, సిపిఎం ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మల్లారెడ్డి, రాజు, చందు, రఘు, సందీప్, సక్కుబాయి, వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు



**మహాముత్తారం,ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు మండల కేంద్రంలో 42 మంది లబ్ధిదారులకు మంజూరు చేసినందుకు మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు మరియు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మంథని నియోజకవర్గంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కృషితో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు లింగమల్ల దుర్గయ్య, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు, ఉప సర్పంచ్ రామినేని పూజిత, వార్డ్ మెంబర్లు, మరియు మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు టీపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబును మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహాముత్తారం ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి:** మహాముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండగొర్ల బాపు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబును మంథని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటి లచ్చయ్య, గడ్డం లింగయ్య, ఉప సర్పంచ్ రామినేని పూజిత-కృష్ణంరాజు, వార్డు సభ్యులు కొండ లావణ్య- సుమన్, కొండ నితిన్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్, గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు మాడెం ప్రసాద్, నాయకులు ముక్కెర రాజయ్య, యువజన నాయకులు జాడి సతీష్, బానోత్ రాహుల్ మరియు టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ దేవర బోనాలు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టు ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని సూరారం గ్రామంలో ఎస్టి నాయక పోడు కుల దైవమైన లక్ష్మీ దేవర బోనాలను భాజ భజంత్రలతో ఆటపాటలతోటి రంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం భక్తి శ్రద్ధలతో కాలనీ ప్రజలంతా లక్ష్మీ దేవర పోతరాజులను గంగస్థానం చేయించి సోమవారం బోనాలను జరుపుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకరమ్మ మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని లక్ష్మీ దేవర అమ్మవారి ని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మల్లారపు ఆశాలు, సూరారం గ్రామ ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముల్కల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాప్ రెడ్డి మరియు ఎస్టీ కాలనీ కుల పెద్దలు అందరూ ఉన్నారు.



# నెక్కొండలో 70 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**నెక్కొండ, ఫిబ్రవరి 9: (ప్రజాజ్యోతి):** పేదల బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి, సొమ్ము చేసుకుంటున్న వ్యాపారిపై పోలీసులు పంజా విసిరారు. వరంగల్ టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసుల సంయుక్త తనిఖీల్లో భారీగా పీడీఎస్ బియ్యం పట్టుబడింది. నెక్కొండ ఎస్సై ఎం.మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం నెక్కొండ మండలంలోని పనికర గ్రామానికి చెందిన గర్నేపల్లి జితేందర్ రెడ్డి (44), నెక్కొండ వ్యవసాయ మార్కెట్ ఎదురుగా 'వెంకటేశ్వర ట్రేడర్స్' పేరిట వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అయితే, కొంతకాలంగా చుట్టుపక్కల గ్రామాలలోని రేషన్ కార్డుదారుల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి, వాటిని ఎక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమంగా లాభాలు గడిస్తున్నాడు. రూ. 1.82 లక్షల విలువైన బియ్యం స్వాధీనం నమ్మదగిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్, పోలీసులు సోమవారం జితేందర్ రెడ్డి ట్రేడర్స్ దుకాణంలో తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో 140 సంచుల్లో నిల్వ ఉంచిన సుమారు 70 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 1,82,000 ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ పేర్కొన్నారు.



# ఈనెల 11న ములుగు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సెలవు

**- ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర**

**- ములుగు మున్సిపాలిటీ ఎన్నికలలో 100 శాతం పోలింగ్ లక్ష్యం**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు గాను ఈ నెల 11న జరగనున్న పోలింగ్ రోజున స్థానిక సెలవుగా ప్రకటిస్తూ ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం కలెక్టర్ కు కల్పించబడిన అధికారాల మేరకు ములుగు మునిసిపాలిటిలో పోలింగ్ జరిగే ఈనెల 11న ప్రభుత్వ, సంస్థల ఉద్యోగులకు, సాధారణ సెలవు,ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు సంస్థలు ఫ్యాక్టరీల్లో పని చేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వ భవనాలు విద్యాసంస్థల భవనాలకు ఈనెల 10న (మంగళవారం)పోలింగ్ కు ముందు రోజు,11న (బుధ వారం)పోలింగ్ రోజు,13వ తేదీ(శుక్రవారం)ఓట్ల లెక్కింపు తేదీల్లోసెలవును ప్రకటించినట్లు పేర్కొన్నారు. అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# సీఎం కప్ జిల్లా స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన "విద్యాభారతి హైస్కూల్" విద్యార్థులు

**సంగెం,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ హైస్కూల్లో శనివారం రోజున జరిగిన సీఎం కప్ పరకాల నియోజకవర్గ స్థాయి కరాటే పోటీలలో అండర్14 బాలికల విభాగంలో కటాస్ కేటగిరిలో బైకాని జాహ్నవి(ఏడవ తరగతి),అభిజ్ఞ(ఆరవ తరగతి),సాధ్విక(ఆరవ తరగతి),అండర్ 16 బాలుర విభాగంలో స్పారింగ్ కేటగిరీలో రిత్విక్(8వ తరగతి)లు విజేతలుగా నిలిచి గురువారం రోజున జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థి విద్యార్థులను కరాటే మాస్టర్ శ్రీనివాసును పాఠశాల ప్రిన్సిపాల్ పోషాలమధు,ఉపాధ్యాయులుశ్రీనివాస్,సురేష్,ఉష,దివ్య,రాధిక,సంధ్య, హారిక,మౌనిక,అనిత,ఊహ,తదితరులు అభినందించారు.



## ఆలయ భూములను కాపాడండి

### - ఖిలా వరంగల్ తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శంభునిపేట బుడగ జంగాల కాలనీలోని మారెమ్మ తల్లి దేవాలయ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని కోరుతూ కాలనీ వాసులు సోమవారం ఖిలా వరంగల్ ఎమ్మార్వో ఎండి ఇక్బాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గత 150ఏండ్లుగా తమ పూర్వీకులు గ్రామ దేవతలకు కొలుస్తూ సేవలు అందించేవారని అన్నారు. ఈ మధ్యకాలంలో ఆలయ భూములపై కొందరు కన్నేసి కబ్జా చేయాలని చూస్తున్నారని అట్టివారిపై కఠిన చర్యలు తీసుకొని ఆలయ భూములను కాపాడాలని కోరారు. ఈ బేడ బుడగ జంగాల కుల సంక్షేమ సంఘం నాయకులు పస్తాం భిక్షపతి, సంపత్, కొమురయ్య, చంద్రయ్య మరియు పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.



## నరకంగా మారిన రాత్రి ప్రయాణం

### కళ్ళు పోతున్నాయి

### ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు

### సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి09:** గణపురం మండలం లో సింగరేణి ప్రాంతంలో నడిచే బొగ్గు టిప్పర్లు బొగ్గు లారీలు ఇసుక లారీల వలన ప్రజలకు రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ఈడి లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయి కొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు నియంత్రణ జాడ ఎక్కడ లేదు గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది. ఆ రూల్ తీసేసారో ఉందో తెలీదు. ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ ఈ డి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




## బిజెపి అభ్యర్థులను గెలిపిద్దాం

### -నర్సంపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేద్దాం

### -డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట మున్సిపాలిటీ 21వ వార్డులో బీజేపీ అభ్యర్థి గూడూరు సందీప్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డుల్లో స్థానిక కార్యకర్తలు, నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గూడూరు సందీప్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,పుల్లారావు బీజేపీ అభ్యర్థుల మద్దతుగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలతో మున్సిపాలిటీ పరిధిలోని ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేసి ఓటర్లను వారి యొక్క అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేసారు.



## ట్రాక్టర్ ను ఢీ కొట్టిన ప్రైవేటు పాఠశాల బస్సు -అక్కడికక్కడే ఇద్దరు మృతి

**పర్వతగిరి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని శ్రీనగర్ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా శంభునిపేటకు చెందిన ఓ కుటుంబం అన్నారం షరీఫ్ దర్గాలో కందూరుకు ట్రాక్టర్లో వెళ్లి.. ఇంటికి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల బస్సు.. శ్రీనగర్ క్రాస్ రోడ్డు వద్ద ట్రాక్టర్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ తోపాటు ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. మరోవైపు ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడటంతో డ్రైవర్, ఓ చిన్నారి మృతి చెందారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.






## ములుగును అభివృద్ధి చేసింది కేసీఆర్ మాత్రమే

### - కాంగ్రెస్ వైఫల్యాలకు ఓటుతో సమాధానం ఇవ్వాలి- మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్‌కు మద్దతివ్వండి

### - బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)::**
ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి ములుగు అభివృద్ధికి సహకరించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు.ములుగు జిల్లాను ఏర్పాటు చేసి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది మాజీ సీఎం కేసీఆర్ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. సమ్మక్క - సారలమ్మ జాతరకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం రావడంలో కేసీఆర్ ప్రభుత్వం కృషి ఉందన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణంలో పారిశుధ్యం, తాగునీరు,గృహ సమస్యలు తీవ్రంగా పెరిగాయని విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ హయాంలో 5 వేల ఇండ్ల పట్టాలు ఇచ్చామని, రైతు బంధు,రైతు భీమా పథకాలు సమర్థంగా అమలయ్యాయని గుర్తు చేశారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చ లేక ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ములుగు జిల్లాను రద్దు చేసే కుట్ర జరుగుతోందని,దీనిపై మంత్రి సీతక్క స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నిక సామాన్య ప్రజలు - కాంగ్రెస్ నాయకుల మధ్య పోరాటమని,ములుగు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేలా ఓటర్లు సహకరించాలని లక్ష్మణ్ బాబు కోరారు.



## కోటగుళ్లలో సౌత్ ఈస్టన్ కోల్ ఫీల్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పూజలు




**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి09:**
గణపురం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో సౌత్ ఈస్టన్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్ బిలాస్పూర్ చత్తిస్గఢ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అశుతోష్ పాండే స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటగుళ్ళు ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకటలక్ష్మి నరసింహారావు తో కలిసి కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గణపతి, నందీశ్వరుడు గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టతను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ అశుతోష్ పాండే కు వివరించారు. ఆలయ శిల్ప సంపదను ఆయన తన కెమెరాల్లో చిత్రీకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సల్లా ఉద్దీన్ అయుబ్ ఖాన్‌కు ప్రజల మద్దతు వెల్లువ

**నర్సంపేట ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి):**
నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకున్న వేళ 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సల్లా ఉద్దీన్ అయుబ్ ఖాన్ ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఇంటింటి ప్రచారం,ప్రజా సమావేశాలతో వార్డు ప్రజలకు చేరువవుతూ ఆయన విస్తృత మద్దతు సంపాదిస్తున్నారు.వార్డులోని తాగునీరు, డ్రైనేజీ, రహదారులు,పారిశుద్ధ్యం వంటి సమస్యలపై స్పష్టమైన హామీలు ఇస్తూ అభ్యర్థి ముందుకెళ్తున్నారు. యువత,మహిళలు,సీనియర్ పౌరులతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్న తీరు ప్రజలను ఆకట్టుకుంటోంది.సల్లా ఉద్దీన్ అయుబ్ ఖాన్ చేపడుతున్న ప్రచార కార్యక్రమాలకు రోజురోజుకు స్పందన పెరుగుతోంది. “వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా” అనే నినాదంతో ఆయన ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# యూరియా పంపిణీలో సరికొత్త సాంకేతికత

**- యూరియా యాప్ తో తీరిన రైతుల కష్టాలు- జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిలువలు**

**- జిల్లా వ్యవసాయ అధికారి జె. బాబురావు వెల్లడి**





**ప్రజాజ్యోతి-మల్హర్ ఫిబ్రవరి 09.**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి జె.బాబురావు తెలిపారు. మండలంలోని కొయ్యూరు గ్రామంలో గల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, హాక ఫార్మర్ సర్వీస్ సెంటర్, డీసీఎంఎస్ సెంటర్లను సోమవారం సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి యూరియా పంపిణి విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వ్యవసాయ సహకార సంఘాలు మరియు ప్రభుత్వ ఏజెన్సీ ద్వారా రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూ లైన్ లో నిలబడే అవసరం లేకుండా యూరియా ఆప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని వివిధ పంటల సాగుకు అవసరమైన యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని ఇట్టి విషయంపై రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. రైతులకు అవసరమైన యూరియాను సులభతరమైన యాప్ పద్ధతిలో కొనుగోలు చేయవచ్చునని యాప్ ఉపయోగించడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన సమీప వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా యూరియా బుక్ చేసుకుని వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా యూరియా అందించాలని డీలర్లకు సూచించారు.

# నర్సంపేట గల్లీ గల్లీలో అభివృద్ధి బీఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా

**బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట పట్టణంలో ప్రతీ గల్లీ గల్లీలో వేస్తున్న సీసీ రోడ్లు, డ్రైన్లు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ఎమ్మెల్యే దొంతి ప్రశ్నించారు. మునిసిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు నర్సంపేట పట్టణం లోని వరంగల్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 140 కోట్లతో నర్సంపేట లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,దాదాపు అన్ని వార్డుల్లో పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని,ఎమ్మెల్యే గా నేను , ఎంపీగా బలరాం నాయక్ ఉన్నామని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మునిసిపల్ ఎన్నికల్లో 30 కి 30 స్థానాల్లో గెలిపించాలని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఒక్క ఇల్లు కూడా నర్సంపేట నియోజకవర్గంలో ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నర్సంపేట పట్టణంలో విలీన గ్రామాలతో కలిపి 1100 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.రేషన్ కార్డు ఇవ్వమన్నా కూడా గత ప్రభుత్వంలో పట్టించుకునే నాధుడే లేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నర్సంపేట పట్టణంలో కొత్తగా 1500 రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. నూతన పెన్షన్లు కూడా ఉగాది తరువాత ఇస్తామని అన్నారు.నర్సంపేట నుండి వరంగల్ నాలుగు లైన్ల రోడ్డు నర్సంపేట నెక్కొండ 10 మీటర్ల రోడ్డు , నర్సంపేట -గూడూరు , నర్సంపేట - కేసముద్రం రోడ్లు మంజూరు చేశామని అన్నారు.మెడికల్ కాలేజ్ నిర్మించామని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారని కేవలం హాస్పిటల్ బిల్డింగ్ మాత్రమే వారు నిర్మించారని అది కూడా అసంపూర్తిగా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మిగిలిన పూర్తి చేయించి ప్రారంభించామని మెడికల్ కాలేజీ కోసం 100 కోట్లు మంజూరు చేసి ఇటీవల టెండర్ కూడా పూర్తి చేశామని అన్నారు. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు . నర్సంపేట మునిసిపల్ లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి చేయూత అందించాలని కోరారు.



# త్రో బాల్ నేషనల్ ఫెడరేషన్ కప్పులో కాంస్య పథకం సాధించిన రమాదేవి

**పర్వతగిరి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పోకల రమాదేవి ఈనెల 3 నుండి 5 వరకు పారా త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రంలోని సింగానియా యూనివర్సిటీలో జరిగిన పారా త్రో బాల్ నేషనల్ ఫెడరేషన్ కప్-2026 లో కాంస్య



పథకం సాధించారు. చిన్నతనంలోనే మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ, క్రీడల పట్ల మక్కువ పెంచుకొని జాతీయస్థాయిలో వివిధ పథకాలను సాధించిన సందర్భంగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## రితిక పుట్టినరోజు వేడుకల్లో పెద్ది స్వప్న



**చెన్నారావుపేట ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**
మండలంలోని జల్లి గ్రామంలో ప్రవీణ్ - మానస దంపతుల కుమార్తె రితిక పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పెద్ది స్వప్న ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారి రితికకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాన్న వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్,జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్,ఉప సర్పంచ్ మెరుగు బాబు, జల్లి గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ కుల పెద్దమనుషులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి**




**నర్సంపేట: 9 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :**
నర్సంపేట ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలో మునిసిపల్ కార్యాలయం నుండి నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటుహక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని అన్నారు. ఓటర్లు డబ్బులు, మద్యం, ఇతర కానుకలకు ప్రలోభ పడవద్దన్నారు. స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకవం కోవాలన్నారు. అంతకు ముందు మునిసిపల్ కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా విద్యార్థులు, అధికారులు కలిసి ప్లకార్డులతో ఆర్టీసీ బస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి, ఆర్డీఓ ఉమా,మునిసిపల్ కమిషనర్ భాస్కర్ తహసీల్దార్ రవిచంద్ర రెడీ,ఎంపీడీవో శ్రీనివాస్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## 28 వార్డులో సోతుకు ప్రవీణ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఫిబ్రవరి 9:**28.వ వార్డులో సిపిఐ



అభ్యర్థి సోత్కు ప్రవీణ్ నీ గెలిపించాలని వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసోత్కు ప్రవీణ్ కుమార్ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. నిరంతరం ప్రజా సమస్యల పైన అలుపెరుగని పోరాటాల నిర్వహిస్తున్న నన్ను గెలిపించాలని విజ్ఞప్తి వేశారు. వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని, కోతుల సమస్యలను పరిష్కరిస్తానని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచి నీటిని సరఫరా చేస్తామని, కాకతీయ గ్రౌండ్ లో మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎంపీటీసీ మార్త సారంగపాణి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కేదారి



**వర్ధన్నపేట ఫిబ్రవరి 9, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపల్ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ప్రత్యర్థుల అంచనాలకు మించి మున్సిపల్ కౌన్సిలర్ సీట్లపై ఆధిపత్యం సాధిస్తూ, మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిపై గట్టి పట్టు సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ పరిణామంతో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని భారీ ఎదురుదెబ్బ తగిలినట్టైంది.మాజీ ఎంపీటీసీ, పాక్స్ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మార్త సారంగపాణి, మరో సీనియర్ కార్యకర్త దీకొండ కేదారి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం పట్టణ రాజకీయాల్లో ఒక్కసారిగా సంచలనం సృష్టించింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తో కలిసి ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ,మార్త సారంగపాణి కాంగ్రెస్ పార్టీకి అపరిచితుడు కాదు. కాంగ్రెస్‌లో సీనియర్ కార్యకర్తగా, ఎంపీటీసీగా కీలక బాధ్యతలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీలో ఇంత పెద్ద నాయకుడికి తగిన గౌరవం లభించకపోవడం బాధాకరం. చివరకు సొంత గూటికి తిరిగి రావడం గర్వించదగ్గ విషయం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా ఆయన కాంగ్రెస్‌లో చేరడం పార్టీకి మరింత బలాన్ని ఇస్తుంది అని అన్నారు.సారంగపాణి, కేదారి కాంగ్రెస్‌లో చేరికతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసిందని, ప్రత్యర్థుల వ్యూహాలకు చెక్ పడినట్టేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సీట్లను భారీగా కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల రాజకీయ ఎత్తుగడలు పట్టణ ప్రజల్లో చెల్లవని, వారి నాటకాలు పూర్తిగా బట్టబయలయ్యాయని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ అయూబ్, కేంద్ర ఖాదీ పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, బచ్చు గంగాధర్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ చీటూరి రాజు, పెద్దూరి సంజీవ, దీకొండ యుగంధర్, దొమ్మటి మల్లికార్జున్, అయిత ఏకాంతం తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలి

- గ్రామ సభలో గ్రామస్తుల డిమాండ్
- మామూళ్ల మత్తులో అధికారులు పట్టించుకోవడం లేదు
- గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి శాశ్వతంగా మూసివేయాలి



**ఆత్మకూరు, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** బెల్ట్ షాపులపై గ్రామస్తులు ధ్వజమెత్తారు. గ్రామంలోని బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామస్తులు గ్రామసభలో విన్నవించారు. ఉన్నత స్థాయి అధికారులు మామూళ్లకు అలవాటు పడి గ్రామాల్లోని బెల్ట్ షాపులపై నిర్లక్ష్య ధోరణి వివరిస్తున్నారనీ గ్రామస్తులు మండిపడ్డారు. వెంటనే గ్రామంలోని బెల్ట్ షాపు నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పరిధిలో ఆవరణలో జరిగిన గ్రామసభలో ప్రజలు తమ గోడును విన్నవించుకున్నారు. ఆత్మకూర్ లో గల్లి గల్లి కి విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో అధిక ధరలకు అమ్ముతూ చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని వెంటనే మూసివేయాలని గ్రామసభలో గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామపం చాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో నిర్వహిస్తుండగా గ్రామస్తులు,మహిళలు బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా మద్యం అధిక ధరలకు అమ్ముతున్న కూడా అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడంలేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. వెంటనే గ్రామస్తులు అందరూ బెల్ట్ షాపులను ముగించాలని ఏకగ్రీవ తీర్మానం చేయాలని పట్టుబట్టారు. పంచాయతీ కార్యదర్శి శ్వేత జోక్యం చేసుకొని బెల్ట్ షాపులు మూయించే విధంగా ఏకగ్రీవ తీర్మానం చేసి అధికారుల దృష్టికి తీసుకుపోతామని హామీ ఇవ్వడంతో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ బ్యాంక్ అధికారులను ప్రశ్నించారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని బెల్ట్ షాపులన్నీటిని గ్రామస్తుల కోరిక మేరకు మూసి వేసే విధంగా చూస్తామని గ్రామస్తులకు సర్పంచ్ భరోసా ఇచ్చారు. ఎక్సైజ్ పోలీసులతో మాట్లాడి, అలాగే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకుపోయి ప్రజల సౌకర్యం కోసం బెల్ట్ షాపులు లేకుండా చేయడంతో పాటు మాదక ద్రవ్యాలైన గంజాయి పై ఉక్కు పాదం మోపి విధంగా చూస్తామన్నారు. విద్యార్థులు మత్తుకు బానిసలు అవుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని వెంటనే పోలీసులతో మాట్లాడి నిత్యం తనిఖీలు చేయిస్తామన్నారు. ఈ గ్రామసభలో ఉపసర్పంచి భాష బోయిన పైడి, వార్డ్ మెంబర్లు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ 3వ వార్డులో

# కొండ రజితదే గెలుపు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి**

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)** హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడవ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండ రజితకు మద్దతుగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడవాడ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కొండ రజితను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ,మూడవ వార్డు అభివృదే లక్ష్యంగా రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పూర్తి సహకారంతో అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత తొమ్మిదేళ్లుగా హుస్నాబాద్ పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత త్రాగునీటి సరఫరా రోడ్డు డ్రైనేజీ పారిశుద్ధ్య పనుల్లో గుణానీయమైన మార్పు కనిపిస్తోందన్నారు. ప్రత్యేకంగా మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఫ్రీ కరెంటు సన్నబియ్యం రూ. 500 కే గ్యాస్ సిలిండర్ మహిళ స్వయం సహాయక సంఘాలకు రుణాల మాఫీ ఆర్థిక బలోపేతం వంటి కార్యక్రమాలు మహిళల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ప్రతి హామీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. కొండ రజిత గెలిస్తే మూడవ వార్డులో రహదారుల అభివృద్ధి శాశ్వత త్రాగునీటి సమస్యల పరిష్కారం పారిశుద్ధ్య మెరుగుదలతో పాటు మహిళలు యువతకు ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, టిపిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, ముప్పు శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొడిశాల అర్జున్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో

# మహిళ ఆత్మహత్య

**మేడిపల్లి ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** మండలంలోని తొంబర్రావుపేట గ్రామంలో సంగ రాజు ఎ/శీ చిన్న భీమయ్య, 52 ఎతీ, యాదవ కులస్తురాలు గత ఏడు నెలల నుంచి గొంతు క్యాన్సర్ తో బాధపడుతూ, జీవితంపై విరక్తి చెంది, సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన చిన్న రాజం వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందని మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఏం శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేశారు. మృతురాలికి కొడుకు రమేష్, కూతురు ధరణి సంతానం.



# అందరివాడిని ఆదరించండి..



## సునీల్ రాకతో కాంగ్రెస్ లో "ఫుల్" జోష్..

## ఎమ్మెల్యే సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తా..

## మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పావుశెట్టి సునీల్..



**పరకాల ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి**
పరకాల పట్టణంలో పావుశెట్టి సునీల్ పేరు తెలియని వారు ఉండరు. పరకాలలో పుట్టి పెరిగి వ్యాపారిగా ఎదిగారు. పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయాలు ఊపందుకు న్నాయి. గతంలో పరకాలలో వార్డ్ మెంబర్ గా పని చేసిన అనుభవంతో మున్సిపాలిటీ చైర్మన్ జనరల్ కావడంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన సునీల్ పేరు తెరపైకి వచ్చింది. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఆసక్తి చూపారు. దీంతో ఎమ్మెల్యే రేవూరి చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించారు. అధికార పార్టీ కావడంతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై సాగుతున్నారు. వార్డులోని ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని, ఆదరించండి అభివృద్ధి చేస్తా అనే నినాదంతో ప్రజల్లోకి సొచ్చుకెళ్తున్నారు. వార్డు ప్రజలు ఏకమై కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజల మద్దతుతో గెలిచి చైర్మన్ అవుతానని ఆశాభావం వ్యక్తం చేశారు.

**పట్టణ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా..**

పరకాల పట్టణాన్ని ఎమ్మెల్యే రేవూరి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, గతంలో నర్సంపేటకు ఎమ్మెల్యేగా సేవలందించి ప్రజల మన్ననలు పొంది నర్సంపేటను అన్ని రకాలుగా అభివృద్ధి చేశారు. ఎమ్మెల్యేకు ఉన్న అపార అనుభవంతో సహకారంతో సైడ్ డ్రైనేజీలు, రోడ్లు, ఎప్పటికప్పుడు వీధిలలో పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.



